

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్ ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా –తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

12 -11-2026 నుండి 18-11-2026

గత మూడు రోజులుగా వాతావరణం

గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం నెలకొంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 30-35 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18 -25 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి.

రానున్న ఐదు రోజుల వాతావరణ సూచన

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా పొడి వాతావరణం, నిర్మలమైన ఆకాశం మరియు మంచి సూర్యరశ్మి ఉండే అవకాశం ఉంది. తూర్పు దిశ నుండి వీచే తేమతో కూడిన గాలుల ప్రభావంతో మధ్యాహ్నం వేళల్లో పాక్షికంగా మేఘావృతం నుండి పూర్తిగా మేఘావృతమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం చాలా తక్కువగా (10 శాతం కంటే తక్కువ) ఉంది.

సగటు గరిష్ట ఉష్ణోగ్రత: 29-30°C

సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత: 17-18°C

మొదటి రోజు (12/11/2026 08:30 గంటల నుండి 13/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

రెండవ రోజు (13/11/2026 08:30 గంటల నుండి 14/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

మూడవ రోజు (14/11/2026 08:30 గంటల నుండి 15/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

నాలుగవ రోజు (15/11/2026 08:30 గంటల నుండి 16/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

ఐదవ రోజు (16/11/2026 08:30 గంటల నుండి 17/11/2026 08:30 గంటల వరకు)

తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

కూరగాయలు - పాడి వాతావరణంతో పాటు తేమతో కూడిన గాలులు మరియు పాక్షికంగా మేఘావృతం నుండి పూర్తిగా మేఘావృతమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడటం వల్ల కూరగాయ పంటల్లో రసం పీల్చే పురుగులఉధృతి పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా, ఈ వాతావరణ పరిస్థితులు శిలీంధ్ర మరియు వైరస్ తెగుళ్ల వ్యాప్తికి అనుకూలంగా ఉండవచ్చు. కాబట్టి రైతులు తమ కూరగాయ పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పురుగులు మరియు తెగుళ్ల నివారణకు తగిన యాజమాన్య పద్ధతులు చేపట్టాలి.

- **రసం పీల్చే పురుగులు (పేనుబంక, తామర పురుగులు, తెల్లదోమ మరియు జాసిడ్స్)**
  - నష్టం - ఈ పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చడం వలన ఆకులు ముడుచుకుపోవడం, పసుపు రంగులోకి మారడం మరియు మొక్కల పెరుగుదల తగ్గడం జరుగుతుంది. తెల్లదోమ మరియు తామర పురుగులు లీఫ్ కర్ల్ ఆకు ముడుత వంటి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి.
  - నివారణ చర్యలు
    - పంట పొలంలో ఎకరానికి 20 పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.
    - వేపనూనె (10,000 PPM) 2–3 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL 0.5 మి.లీ./ లీ.

- **తెగుళ్లు (బూడిద తెగులు మరియు ఆకుమచ్చ తెగుళ్లు)**
  - లక్షణాలు – బూడిద తెగులు వలన ఆకులపై తెల్లటి బూడిద వంటి పొడి మచ్చలు లేదా గుండ్రటి వలయాకారపు మచ్చలు ఏర్పడతాయి. దీనివల్ల కిరణజన్య సంయోగక్రియ తగ్గి ఆకులు ముందుగానే ఎండిపోతాయి.
  - నివారణ చర్యలు
    - బూడిద తెగులు నివారణకు వెట్టబుల్ సల్ఫర్ 3 గ్రాములు లేదా డైనోక్యాప్ 1 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - ఎర్లీ మరియు లేట్ బ్లైట్ నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రాములు లేదా అజాక్సీస్ట్రోబిన్ 23 SC 1 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- మిరప
  - రాబోయే వాతావరణ సూచనల దృష్ట్యా, మిరప పంటలో మొదలు కుళ్లు తెగులు ఉధృతమయ్యే అవకాశం ఉంది. తెగులు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో కసుగామైసిన్ 5% + కాపర్ ఆక్సీక్లోరైడ్ 45% WP @ 1.25 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి, మొక్కల మొదళ్ల చుట్టూ నేల బాగా తడిసేలా మందు ద్రావణాన్ని పోయాలి. 15 రోజుల తరువాత జీవ శిలీంధ్రనాశిని ట్రైకోడెర్మా @ 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి నేలలో వేయాలి.
  - పొలంలో మురుగునీరు సక్రమంగా బయటకు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేసి, మొక్కల మొదళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఈ సమయంలో వేయవలసిన కూరగాయలు

  - ఉల్లి నారు పోసుకోవడానికి అనుకూల సమయం.
  - బంగాళా దుంపలను 25 X 20 cm బోదెల పద్ధతిలో నాటుటకు అనుకూల సమయం.

పండ్లు

- మామిడి

  - చెట్టు బెరడులో ఉన్న తేనె మంచు పురుగులను నివారించడానికి ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ./లీ. నీటికి కలిపి బెరడు తడిచేలా పిచికారీ చేయాలి.
  - పక్షి కన్ను తెగులు గమనిస్తే, కార్బెండజిమ్ మందును 1 గ్రా./లీ. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - పూత వచ్చిన మామిడి తోటలలో పిందె (కాయ) ఏర్పడే దశలో పొటాషియం నైట్రేట్ (13-0-45) @ 10 గ్రాములు/లీటరు నీటికి పిచికారీ చేయడం వల్ల కాయల పరిమాణం పెరగడానికి సహాయపడుతుంది. లేదా మోనో పొటాషియం ఫాస్ఫేట్ (00-52-34) @ 10 గ్రాములు/లీటరు నీటికి పిచికారీ చేయవచ్చు.
  - పూత రాని చెట్లలో పూత వచ్చే వరకు మామిడి తోటకు నీరు పెట్టడం ఆపివేయాలి.

- జామ

  - టీ దోమ మరియు గజ్జి తెగులు సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి. అలాగే, ల్యాంబ్డా సైహలోథ్రిన్ @ 0.5–1.0 మి.లీ./లీ. + (కార్బెండజిమ్ + మాంకోజెబ్) @ 2 గ్రా./లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
  - జామ తోటలో పండు ఈగను పర్యవేక్షించడానికి, ఎకరాకు 8–10 చొప్పున మిథైల్ యూజినాల్ లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయాలి.
  - రబీ జామ తోటలకు సిఫారస్ మేరకు ఎరువులను వేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి

  - వర్షాభావ పరిస్థితు ఏర్పడే అవకాశం ఉన్నందున, 'అంబే బహార్' (సాధారణ సీజన్) పంటను ప్రోత్సహించడానికి మొక్కలను నీటి ఎద్దడికి గురిచేయాలి. అదేవిధంగా, ఆఫ్-సీజన్ (హస్తే బహార్) పూతను ప్రోత్సహించడానికి ప్రతి మొక్కకు రోజుకు 64–72 లీటర్ల నీటిని అందించాలి.
  - ప్రస్తుత వాతావరణ పరిస్థితులు గజ్జి తెగులు వ్యాప్తికి అనుకూలంగా ఉన్నందున, నిమ్మలో గజ్జి తెగులు సోకకుండా ముందుజాగ్రత్తగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 50 WP @ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - గజ్జి తెగులు ఆశించిన చెట్లకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మందుతో పాటు స్ట్రెప్టో సైక్లిన్ 60 PPM (60 mg /Liter) పిచికారీ చేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య పరియు ఔషధ మొక్కలు

- పసుపు పరియు అల్లం
  - నేలలోని తేమను బట్టి నీటిపారుదలను సర్దుబాటు చేయండి. బరువైన నేలలకు 2–3 సార్లు, తేలికపాటి నేలలకు 3–5 సార్లు నీటిని అందించవచ్చు.
  - కలుపు మొక్కల తీవ్రతను బట్టి ఒకసారి చేతితో కలుపు తీయవచ్చు.

- ఆయిల్ పామ్
  - రాష్ట్రంలో పాడి వాతావరణం నెలకొనే అవకాశం ఉన్నందున, ముదురు ఆయిల్ పామ్ తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 220–270 లీటర్లు, లేత తోటల్లో 110–140 లీటర్ల నీటిని అందించాలి.
  - ప్రస్తుతం నెలకొని ఉన్న ఎల్ నినో పరిస్థితుల్లో, ప్రతి ఎకరానికి నెలకు 5 కిలోల యూరియా, 3 కిలోల DAP మరియు 10 కిలోల MOP ఎరువులను ఫర్టిగేషన్ ద్వారా అందించాలి.

పూలు

- చామంతి, బంతి మరియు లిల్లీ
  - నీటి ఆవిరిని తగ్గించి, మొక్కల వేర్ల భాగానికి నేరుగా నీటిని అందించడానికి మరియు పోషకాలు త్వరగా అందేలా నీటిలో కరిగే ఎరువులను ఏకకాలంలో పంపిణీ చేయడానికి పూర్తిగా బిందు సేద్యం (డ్రిప్) పద్ధతికి మారండి.
  - అధిక ఉష్ణోగ్రతల వల్లమొక్కల నుండి నీరు ఆవిరి అవ్వకుండా ఉండుటకు, మొక్కలకు ఉదయం లేదా సాయంత్రం వేళలలో మాత్రమే నీటిని అందించాలి.
- బహువార్షిక పూల పంటలకు
  - ఈ వారం పాడి వాతావరణం కారణంగా, ఒక రోజు విడిచి ఒక రోజు నీటిపారుదల అందించండి.
  - పురుగులను మరియు తెగుళ్లను నివారించే రసాయనిక మందులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే పిచికారీ చేయాలి. మధ్యాహ్నం సమయంలో పురుగు మరియు తెగుళ్లను నివారించే రసాయనాలను పిచ్చికరి చేయడం వలన ఆకు మాడు తెగులు సోకే అవకాశాలు ఉంటాయి .